కట్ట మైసమ్మను దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత



కట్టమైసమ్మను దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత

శామీర్‌పేట, మార్చి 22 : శామీర్‌పేట కట్ట మైసమ్మను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శనివాం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైదరాబాద్ నుంచి కొమురవెల్లి మల్లన్న దర్శనానికి శామీర్‌పేట మీదుగా వెళ్తున్న ఎమ్మెల్సీ కవితకు స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు శామీర్‌పేటలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శామీర్‌పేట కట్టమైసమ్మను కవిత దర్శించుకోగా నిర్వాహకులు ఘనంగాసత్కరించి, వేద ఆశీర్వాదం చేయించారు. ఈ కార్యక్రమంలో మండల బబీఆర్ఎస్ నాయకులు మోహన్ రెడ్డి, శామీర్ పేట సొసైటీ వైస్ ఛైర్మన్ ఐలయ్య యాదవ్, బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ నర్సింహారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

'మధ్యాహ్న' కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీకి వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు

పోచారం,మార్చి22: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ కార్మికులు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీకి శనివారం వినతి పత్రం అందజేశారు. సీపీఎం నాయకులు చింతల యాదయ్య,మండల కార్యదర్శి ఎన్. సబిత,యూనియన్ ప్రతినిధులు ప్రేమలత,భాగ్య, కళ్యాణి, కవిత ఆధ్వర్యంలో కార్మికులు ఆయనను కలిసి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.

ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

రామంతపూర్, మార్చి 22: హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీశ్ డివిజన్‌లోని వసంతవిహార్ కాలనీలో ఇంకుడు గుంతలను పరిశీలించారు.ఇంకుండు గుంతల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి ఇసుక,కంకర,వేసి వర్షపు నీరు, భూగర్భంలోకి వెళ్లేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కార్పొరేటర్ తెలిపారు. రానున్న రోజుల్లో వర్షపు నీరు భూమిలోకి సాఫీగా వెళ్లేందుకు ఇంకుండు గుంతలను నిర్మించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీజీఎం రజినీకాంత్,ఏఈ శ్రీలత, పాల్గొన్నారు.

చెత్త కుప్పలో పేలుడు..వ్యక్తి మృతి

మల్లాపూర్,మార్చి 22: చెత్త కుప్పలో పేలుడు సంభవించి వ్యక్తి మృతి చెందిన సంఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... కుషాయిగూడ పారిశ్రామికవాడలో శనివారం నాగరాజు అనే కూలి చెత్తను తొలగిస్తుండగా కొన్ని రసాయనాలు పేలి ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

నాగారంలో అనారోగ్యంతో మృతి చెందిన శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

కీసర,మార్చి22: కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో ఇప్పటికే తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి, గోధుమకుంట మాజీ ఎంపీటీసీ మంచాల పెంటయ్య, మాజీ వార్డు సభ్యులు శ్రీనివాస్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యే మల్లారెడ్డిని శనివారం కలిశారు.అనంతరం వారు స్థానికంగా పార్టీ పరిస్థితి, గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తిగా ఆగిపోయాయని, ప్రజలంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజలు తప్పు చేశామని పశ్చాత్తాపం పడుతున్నారని, బంగారం లాంటి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విడిచి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొస్తే నేడు బతుకుదీరువే పెద్ద గగణమైపోయిందని ప్రజలు అర్థం చేసుకొంటున్నారని గుర్తు చేశారు. ప్రజల్లో ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం పోయిందని, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడలంలో సీఎం రేవంత్‌రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. పార్టీ నేతలంతా ఓపిగ్గా ఉండాలని, రాబోయే రోజులు మనవే అన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

పోచారం: పోచారం మున్సిపాలిటీ 2వ వార్డు యంనంపేట్‌లోని పత్తెపు రాములుకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.28.500 చెక్కును రాములుకు ఎమ్మెల్యే శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యంనంపేట్ నాయకులు అశోక్,కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో పట్టు సాధించాలి

మేడ్చల్ కలెక్టరేట్ : యువత క్రీడల్లో పట్టు సాధించాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ రాంపల్లిలలో బీరప్ప టెంపుల్ వాలీబాల్ టోర్నమెంట్‌ను శనివారం మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడల్లో పాల్గొన్న యువకులను మల్లారెడ్డి పరిచయం చేసుకొని, వారితో వాలీబాల్ ఆడారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

మేడ్చల్ కలెక్టరేట్: అనారోగ్యంతో మృతి చెందిన నాగారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ బదనపురం శ్రీనివాస్ కుటుంబ సభ్యులను మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి శనివారం పరమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీధర్ ,మాజీ కౌన్సిలర్ అనంత్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నేత గూడూరుఆంజనేయులు గౌడ్(అంజన్న), నాయకులు శ్రీకాంత్ యాదవ్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

కబ్జా నుంచి రోడ్డును కాపాడండి

శామీర్‌పేట: అలియాబాద్ నుంచి మజీద్‌పూర్ గ్రామాల మధ్య ఉన్న గ్రామ నక్ష రోడ్డును కొందరు కబ్జా చేసి గేటు ఏర్పాటు చేశారని కబ్జానుంచి రోడ్డును కాపాడాలని కోరుతూ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి శనివారం క్యాంపు కార్యాలయంలో కలిసి విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే తహసీల్దార్‌కు ఫోన్ చేసి మాట్లాడి సమస్యను పరిశీలించి పరిష్కార మార్గాలు చూపాలని తెలిపినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమార్‌యాదవ్, మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్ నరేందర్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు గోపి, మధు, మల్లేశ్‌యాదవ్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి



జడ్సీకి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్లు

ఉప్పల్, మార్చి 22: ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం ఈస్ట్ జోన్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గానికి నిధులు కేటాయించాలని కోరారు. నియోజకవర్గంలోని చిల్కానగర్ డివిజన్‌లో వేసవిని దృష్టిలో పెట్టుకొని స్ట్రాం వాటర్ డ్రైన్ పనుల కోసం నిధులు కేటాయించాలన్నారు.

స్ట్రాం వాటర్ డ్రైన్ , సివరేజీ పైప్ లైన్లు పూర్తయిన ప్రాంతాల్లో సీసీరోడ్లు శాంక్షన్ చేయాల్సిందిగా, అదేవిధంగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలలో ఓపెన్ జిమ్ సాంక్షన్ చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురి కాకుండా, ప్రహరీకి నిధులు కేటాయించాల్సిందిగా కోరారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వీలైనంత త్వరలో పైన ప్రతిపాదించిన పనులన్నింటికీ నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్‌ఎంసి స్టాండింగ్‌కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, హౌసింగ్‌బోర్డ్ కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

ఖైదీలకు న్యాయ సహాయం అందించేందుకు కృషి

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బాలభాస్కర్‌రావు

చర్లపల్లి,మార్చి22: కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు న్యాయపరమైన సహాయం అందించేందుకు కృషి చేస్తున్నామని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బాలభాస్కర్‌రావు పేర్కొన్నారు. చర్లపల్లి కేంద్ర కారాగారంలో ప్రిసన్ లిగల్ ఎయిడ్ క్లీనిక్‌ను జిల్లా న్యాయసేవాధికార సంస్థ ప్రధాన కార్యదర్శి, జడ్జీ డి.కిరణ్‌కుమార్‌తో కలిసి ఆయన ప్రారంభించి ఖైదీలకు న్యాయ సహాయంపై అవగాహన కల్పించి సూచనలు చేశారు. అనంతరం ఖైదీల సమస్యలను అడిగి తెలుసుకొని న్యాయసహాయం అందించడంతో పాటు కేంద్ర కారాగారంలోని వైద్యశాల, ఖైదీల బ్యారక్‌లను సందర్శించి ఖైదీలకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ రామచంద్రం, డిప్యూటీ సూపరింటెండెంట్లు శశికాంత్, రత్నంలతో పాటు న్యాయవాదులు, పారాలీగల్ వలైంటర్స్, జైలర్లు, డిప్యూటీ జైలర్లు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నారపల్లి నుంచి ఉప్పల్ వరకు సీసీఎం పాదయాత్ర

ఉప్పల్, మార్చి 22: ఉప్పల్ నుంచి నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులను సకాలంలో పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర ఉప్పల్ రింగ్ రోడ్డుకు శనివారం చేరుకుంది. ముగింపు కార్యక్రమానికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నర్సింగ్ రావు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కు ప్రజల ప్రాణాలు పట్టవా అని ప్రశ్నించారు. పనులను సత్వరం పూర్తిచేసి, అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నేతలు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి:ఎమ్మెల్యే

క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులతో అభివృద్ధి పనులపై సమీక్షిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మార్చి 22: ప్రజలకు మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో అభివృద్ధిపనులపై బీఆర్ఎస్ నాయకులతో ఎమ్మెల్యే సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ వరదముంపు నివారణ కోసం బాక్స్ డ్రైనేజీలను నిర్మిస్తామన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుతో పాటు కొత్తగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఎండాకాలంలో నీటికి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వాటర్ వర్క్స్ అధికారులతో సమీక్షించామని అన్నారు. కొత్త రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కోసం ప్రతిపాదనలను ప్రభుత్వాని పంపిస్తామన్నారు. అభివృద్ధిపనులు వేగవంతంగా పూర్తి చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిషోర్, సునీతయాదవ్, నాయకులు అంజయ్య, పరశురాంరెడ్డి, రమేష్, పరమేష్, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మణ్ యాదవ్, సిద్దిరాములు, చిన్నయాదవ్, వెంకటేష్‌యాదవ్, అనిల్, శోభన్, సందీప్ యాదవ్, శరణ్‌గిరి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

క్షయ నిర్మూలనను కృషి చేయాలి

క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం బోయిన్ పల్లిలోని క్యాంపు కార్యాలయంలో క్షయ వ్యాధి వ్యాపించకుండా అవగాహన పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

బీజేపీ నేతల రాజీనామా

ఉప్పల్, మార్చి 22 : ఉప్పల్ డివిజన్ బీజేపీ నూతన అధ్యక్షుడి ఎన్నిక ఏకగ్రీవంగా కాకుండా ఏకపక్షంగా జిల్లా, రాష్ట్ర ఎన్నికల కమిటీ నిర్ణయం తీసుకొని ప్రకటించినందుకు నిరసనగా ఉప్పల్ డివిజన్ బీజేపీ నాయకులు పార్టీ పదవులకు ముకుముడిగా రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖలను పార్టీ అధిష్టానానికి పంపించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణ, మహంకాళి లక్ష్మణ్, రావుల బాల కృష్ణ, రెడ్డిగారి దేవేందర్ రెడ్డి, బాలరాజు, రాజు, యాదగిరి, ఉన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

ఉప్పల్, మార్చి 22: ఉప్పల్ శిల్పారామంలో శనివారం నిహంత్రి రెడ్డి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమంలో తపస్య, జైష్ణవి, శాన్వి, అనిత, అశ్విని, జ్యోతి, హనీ, గ్రిహిత, అనిత, అశ్విని, పావని, మృదుల, రిధి, సుధీక్ష రెడ్డి, రిత్విక తదితరులు పాల్గొన్నారు.

మారథాన్‌లో గ్రాండ్ విజేతగా 'సంస్కృతి' విద్యార్థులు

ఘట్‌కేసర్, మార్చి 22: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్‌లోని సంస్కృతి ఇంజినీరింగశాల విద్యార్థులు కోడ్ ఉన్నతి ఇన్నోవేషన్ మారథాన్‌లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించి గ్రాండ్ విజేతగా నిలిచారు. ఎస్ఏపీ ఇండియా, ఎడ్యునెట్ ఫౌండేషన్, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన ప్రతిష్టాత్మక పోటీలో సంస్కృతి కళాశాలకు చెందిన రెండు బృందాలు టాప్ 10లో స్థానం దక్కించుకున్నాయి. ఒక బృందం గ్రాండ్ విజేతగా నిలిచింది. మొదటి బృందం సభ్యులు భార్గవి, నవీన్, భానుచందర్, స్టాలిన్, శివ సాయిలు కృత్రిమ మేధస్సును ఉపయోగించి ఆరోగ్య సమస్యల పట్ల ముందస్తు నిర్ధారణ చేసే ఆల్ హెల్త్ డయాగ్నస్టిక్ ప్లాట్ ఫామ్ అనే ప్రాజెక్టును రూపొందించి విన్నర్‌గా నిలిచారు. రెండో బృందం సభ్యులు సిరి, ప్రశాంతి, రమ్య, పూజలు కలిసి వీడియో ట్రాన్స్ లెట్ సమ్మరైజర్ అనే సాధనాన్ని రూపొందించి ప్రశంసలు అందుకున్నారు. ఈ విజయానికి మార్గ నిర్దేశం చేసిన ఫౌండేషన్ సీనియర్ టెక్నికల్ మేనేజర్ చంద్రిక మోహన్ బాబు తో పాటు గ్రాండ్ విన్నర్‌గా నిలిచిన రెండు బృందాలను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జానకి రాములు, డైరెక్టర్ మల్లాడి రమాకాంత్ రెడ్డి లు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ప్లేస్ మెంట్ హెడ్ నీలం సింగ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గమ్యం చేరాలంటే తపన ఉండాలి

శామీర్‌పేట, మార్చి 22: గమ్యం చేరాలంటే తపన ఉండాలని బాక్సింగ్ ఛాంపియన్ ప్రతిభ తక్కెడపల్లి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న రోజమ్మ మెమోరియల్ స్పోర్ట్స్ మీట్ శనివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరైన మాట్లాడారు. అనంతరం క్రీడా పోటీల విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ పోటీల్లో వివిధ కళాశాలలకు చెందిన800 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి , కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, కళాశాల చైర్మన్ శ్రీ బాలా రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, పీఆర్వో రవి సుధాకర్, ఫిజికల్ డైరెక్టర్లు డాక్టర్ వెంకట నారాయణ , స్వరూప రాణి, రవీంద్ర,అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

ప్రజా సమస్యలు పట్టని ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

ఘట్‌కేసర్, మార్చి 22: ఘట్‌కేసర్ పట్టణంలోని నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే చేపట్టకపోతే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఘట్‌కేసర్ జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులను పూర్తి చేస్తామని గతంలో హామీ ఇచ్చి తాము చేపట్టిన రిలే నిరాహార దీక్షను విరమింప చేశారని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోయినా కనీసం వాహనదారులు వెళ్లేలా వీలు కల్పించాలన్నారు. బ్రిడికి ఇరువైపులా ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వెంటనే తొలగించాలన్నారు. రైల్వే గేట్ ఎదురుగా పిల్లర్ల మధ్యలో గుంతలు ఏర్పడడంతో జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి శనివారం చదును చేయించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు బచ్చు నగేష్ గుప్తా, డాక్టర్ ములుగురం జంగయ్య, బీఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఎండీ సిరాజ్‌తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

మల్లాపూర్, మార్చి 22 : మీర్‌పేట్ డివిజన్లో దశల వారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు కార్పొరేటర్ ప్రభుదాస్ అన్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా శనివారం ఆయన డివిజన్ పరిధిలోని తిరుమలానగర్లో జరుగుతున్నటువంటి సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, మురళీకృష్ణ, గణేష్, సదానందం గుప్తా, నారాయణ, రాజేశ్వరరావు, రామకృష్ణ, మధు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

తులం బంగారం ఏమైంది?

జవహర్‌నగర్, మార్చి 22: ఆడబిడ్డ పెళ్ళికి తులం బంగారం, మహిళా సాధికారతకు రూ. 2500 ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ శక్తిని నిర్వీర్యం చేసేలా ఉందని, నిరంకుశంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వంపై మహిళలు ఐక్యఉద్యమాలకు సిద్ధమవ్వాలని భారత జాతీయ మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి జె లక్ష్మి పిలుపునిచ్చారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ గిరిప్రసాద్‌నగర్‌లో శనివారం భారత జాతీయ మహిళా సమైక్య కోశాధికారి శ్యామల లత ఆధ్వర్యంలో మహాసభలను నిర్వహించారు.కార్యక్రమంలో జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు హైమావతి, నాయకులు దర్శనం యాదగిరి, ప్రమీల యాదవ్, ఎన్ పద్మ,పాల్గొన్నారు.

రోడ్లపై మురుగు..పరుగు

చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ సాయినగర్ కాలనీలో ప్రధాన రోడ్డు, అంతర్గత రహదారిలో డ్రైనేజీ మురుగునీరు నిలిచిపొయిన దృశ్యం

చర్లపల్లి, మార్చి 22: డివిజన్ పరిధిలోని కుషాయిగూడ సాయినగర్‌లో ప్రధాన రోడ్డు తో పాటు అంతర్గత రహదారుల్లో డ్రైనేజీ మురుగునీరు ఏరులైపారుతుండటంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం తెల్ల వారుజామున కురిసన భారీ వర్షంతో నీరు నిలిచిపోవడంతో పాటు మురుగు నీరు ప్రధాన రహదారితో పాటు అంతర్గత రహదారుల్లో పేరుకుపోవడంతో ఇండ్ల నుంచి బయటకు వచ్చే పరిస్థితి లేకపోవడంతో కాలనీవాసులు ఇండ్లలోనే ఉంటూ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గతంలో కాలనీలో బాక్స్ డ్రైయిన్ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను కోరినప్పటికీ పనులు చేపట్టక పోవడంతో మురుగునీరు ఏరులైపారుతుందని, ఇప్పటికైనా కాలనీలో మురుగునీరు, వర్షం నీరు నిలువకుండా శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కొరుతున్నారు.

శామీర్‌పేటలో అలాయ్..బలాయ్

కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

శామీర్‌పేట,మార్చి 22: శామీర్‌పేటలోని ఎస్ఎన్ఆర్ పుష్ప కన్వెన్షన్‌లో రోటరీ డిస్ట్రిక్ట్ 3150, ఇండియా ఆధ్వర్యంలో శనివారం అలాయ్, బలాయ్ కార్యక్రమానికి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణు దేశ్‌వర్మ ముఖ్య అతిథిగా హాజరై, ఉన్నతంగా సేవలందించిన రోటరీ క్లబ్ సభ్యులను ఘనంగా సన్మానించారు.

నీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి సారించాలి

శామీర్‌పేట ఫ్రెండ్స్ కాలనీలో వీధికుక్కలను పట్టివేస్తున్న బ్లూ క్రాస్ సిబ్బంది

శామీర్‌పేట, మార్చి 22: వేసవిని దృష్టిలో పెట్టుకుని నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్ అన్నారు. తూంకుంట మున్సిపాలిటీ శామీర్‌పేటలో శనివారం వన్ డే వన్ తీమ్ కార్యక్రమంలో భాగంగా నీటి సమస్య, వీధి కుక్కల సమస్యలపై పర్యటించారు. బ్లూ క్రాస్ సొసైటీతో మాట్లాడి ప్రజలను ఇబ్బందులు పెడుతున్న వీధి కుక్కలను పట్టించారు.అనంతరం పెద్ద మ్మ కాలనీలో పర్యటించి నీటి సమస్య పరిష్కారం కోసం ప్రజలతో మాట్లాడారు. గ్రామ పెద్దలు, వినియోగదారులతో మాట్లా డి సమస్యకు పరిష్కార మార్గాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యుడు ముజీబుద్దిన్, డీఈఈ సునీత, పర్యావరణ ఇన్‌స్పెక్టర్ రూప, సిబ్బంది పాల్గొన్నారు.

సాయిబాబా ఆఫీసర్స్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తా

కాప్రా, మార్చి 22: సాయిబాబా ఆఫీసర్స్ కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటానని డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజు అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని సాయిబాబా ఆఫీసర్స్ కాలనీలో ఆయన పర్యటించారు. స్థానికులు కాలనీలో నెలకొన్న సమస్యలు కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. రోడ్లు,నీటి సరఫరా, డ్రైనేజీ తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అధికారు లతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.

బోడుప్పల్‌లో పడకేసిన పాలన

బోడుప్పల్, మార్చ్ 23: బోడుప్పల్లో అభివృద్ధి పనులు మందకోడిగా సాగుతున్నాయి. కుటుంబ సర్వే పేరిట రెండు నెలలు అధికారులు బిజీ ఉండడంతో అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. బోడుప్పల్ చిలకనగర్ ప్రధాన రహదారి విస్తరణ పనులు ఆగిపోయాయి. ఆస్తి పన్ను వసూలు, ఎల్ఆర్ఎస్ నిధుల సేకరణలో చూపుతున్న చొరవ, నగర ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. సీసీ రోడ్ల నిర్మాణం కోసం కంకర వేసి వదిలేసిన రోడ్లు పలు కాలనీలో దర్శనమిస్తున్నాయి. విద్యుత్ మెయింటెనెన్స్‌లో భాగంగా నరికేసిన చెట్ల కొమ్మలు ఎప్పటికప్పుడు తీసివేయకపోవడంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పారిశుద్ధ్య పనులు అంతంత మాత్రమే జరుగుతున్నాయని, తాగునీటి సరఫరా పై అధికారులు దృష్టి సారించలేకపోతున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

'ఓయో' ఎదుట ఏఐవైఎఫ్ ధర్నా

కాప్రా, మార్చి 22: మైనర్లను ఓయో హోటల్‌కు అనుమతించవద్దని,అసాంఘిక కార్యకలాపాలకు ప్రేరేపించవద్దని డిమాండ్ చేస్తూ ఈసీఐఎల్ కమలానగర్‌లోని జీవీఎస్ గ్రాండ్ ఓయోహోటల్ ముందు అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ధర్మేంద్ర , జిల్లా కార్యదర్శి సత్యప్రసాద్, ఏఐవైఎఫ్ అఖిల భారత జాతీయ మహిళా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'పది' పరీక్షలు

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి22:జిల్లాలో పదో తర